సాయంత్రం
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
బుధవారం 07 జనవరి 2026

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం

కడప క్రైం, జనవరి 6, ప్రభాతవార్త:

హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని, ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో మంగళవారం ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది రోడ్డు భద్రతా నిబంధనల ప్రాధాన్యత వివరిస్తూ కోటిరెడ్డి సర్కిల్ నుంచి సంధ్యా సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండడం మనం చూస్తున్నామన్నారు. ఈవిచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ట్రాఫిక్ సీఐ సురేష్‌రెడ్డి, ఎస్సై సిద్దయ్య, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి

రాయచోటి డిసెంబర్ 6ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని లేకుండా చేసి జిల్లా కేంద్రాన్ని మదనపల్లి కి తరలించినందుకు గాను నిరసనగా మాకు నిరాహార దీక్షకు అనుమతిన్ చాలని కాంగ్రెస్ పార్టీ, ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ కార్యకర్తలు స్థానిక అర్బన్ సిఐ కి వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ: కాంగ్రెస్ పార్టీ ఇండియన్ ముస్లిం లీగ్ పార్టీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 7 వ తేదీ నుంచి ఫిబ్రవరి ఆరో తేదీ వరకు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టుటకు స్థానిక బంగ్లా సమీపమున గల కాలేజీ గ్రౌండ్ నందు మాకు తమరు అనుమతి ఇవ్వాలని వారు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అబ్దుల్ జహీర్, ఇరు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రాజముద్రతో భూములపై రైతులకే సర్వహక్కు : మంత్రి సవిత

నందలూరు, జనవరి 6 ప్రభాతవార్త

రాజముద్రతో భూములపై రైతులకి సర్వ హక్కు కల్పించేలా కూటమి ప్రభుత్వం నూతన పట్టాదారు పాస్ బుక్ లు రూపొందించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళ వారం నందలూరు మండలం యల్లమ్మరాజుపల్లి గ్రామంలో మీ భూమిమీ హక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ బుక్ లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసి పట్టాదారు పాస్ బుక్ లపై రాజముద్ర ను ముద్రించామన్నారు. ఈ ముద్రతో రైతులకు తమ భూములపై సర్వ హక్కులు కలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులకు అందజేసిన విద్యా మిత్ర కిట్లపైనా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటోను ముద్రించామన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వే వల్ల ఎన్నో సమస్యలు తలెత్తాయన్నారు. గ్రీవెన్స్ లకు వస్తున్న అర్జీల్లో అత్యధిక శాతం భూ సమస్యలపైనే నన్నారు. రెవెన్యూ సమస్యలపై పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సవిత తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు.రైతులు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత సూచించారు. పంటల సాగులో అధికారుల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. స్మార్ట్ వ్యవసాయం ద్వారా అత్యధిక లాభాలు ఆర్జించాలన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. వ్యవసాయంలో యంత్రీకరణ కు, సాంకేతికతకు పెద్దపీటే వేస్తోందన్నారు. డ్రిప్ లు, స్ప్రింక్లర్లు, డ్రోన్లు రైతులకు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. యూనిట్ పై 13 పైసలు చొప్పున తగ్గించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ బుక్ లను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఇన్చార్జి జేసీ, డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు, రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్రాజు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు,రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్ కేసులో 6 మంది నిందితులకు బెయిల్ మంజూరు

మదనపల్లె క్రైమ్ నవంబర్ 6 ప్రభాతవార్త.

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో 6 మంది నిందితులకు మదనపల్లె ఏ డీజే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. నవంబర్ 10వ తేదీ మదనపల్లి ఎటువంటి అనుమతులు లేకుండా గ్లోబల్ హాస్పిటల్ లో కిడ్నీ మార్పిడి చేస్తుండగా యమునా అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కేసులో 13 మంది నిందితులపై కేసు నమోదు చేశారు. వీరిలో ఏ 1 ఆంజనేయులు, ఏ 2 పార్థసారధి రెడ్డి లతో పాటు మరో ఏడు మందిని అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించగా, వీరిలో 6 మందికి సోమవారం మదనపల్లి ఏ డి జె కోర్ట్ జడ్జి సూర్యనారాయణమూర్తి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బెయిల్ పొందిన వారిలో ఏ 2 పార్థసారధి రెడ్డి, పిల్లి పద్మ, సత్య, సూరిబాబు, కొండయ్య, సుమన్ లు ఉన్నారు. దీంతో మంగళవారం సాయంత్రం సబ్ జైలు నుంచి బయటకు రావడం జరిగింది.

నావల్ల కాదు సార్.. ఇదిగో రాజీనామా

తంబళ్లపల్లె జనవరి 6 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం కొటాల సర్పంచ్ సహదేవరెడ్డి, మండల అధికారుల మధ్య మంగళవారం ఆసక్తికర సంఘటన ఎదురైంది. గత పది సంవత్సరాలుగా కొటాల సర్పంచ్ గా కొనసాగుతున్న సహదేవ రెడ్డి ఉదయం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని గ్రామంలో సమస్యలు ఎక్కువ అయ్యాయని నిధులు ఉన్నా ఖర్చు చేయలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రజల సమస్యలు తీర్చలేని ఈ పదవి నాకెందుకని మనస్థాపం చెంది తన రాజీనామా పత్రాన్ని అధికారులకు అందజేయడానికి సిద్ధమయ్యాడు. ఈ సమస్యపై అవాక్కైన ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ లు సర్పంచ్ ను వారించి సమస్యల పరిష్కారానికే మేము ప్రాధాన్యత నిస్తామని నీ సమస్యను పరిష్కరించడానికి మేమున్నామని భరోసా ఇచ్చారు. అనంతరం అధికారులు పంచాయతీలో సర్పంచ్ కు ఎదురైన సమస్యలను ఆరా తీసి బుధవారం విచారణ చేసి న్యాయం చేస్తామని చెప్పడంతో సర్పంచ్ శాంతించారు. కొటాల పంచాయతీకి కార్యదర్శి లేకపోవడం ఇన్చార్జి కార్యదర్శి సర్పంచ్ కు సహకరించకపోవడం తో గ్రామంలో మౌలిక సదుపాయాలు, సమస్యలు ఎక్కువై ప్రజల నుండి ఒత్తిడి వస్తున్నట్లు సర్పంచ్ వివరించారు. వెంటనే ఈ సమస్యపై సమగ్ర విచారణ చేయాలని ఎంపీడీవో, ఏవో లు డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్‌ను ఆదేశించారు.

హెల్మెట్ ధరించండి - ప్రాణాలను కాపాడుకోండి

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

రాయచోటి టౌన్ జనవరి 6 ప్రభాతవార్త

రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నిబంధన కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా (జనవరి 01 నుండి 31 వరకు), మంగళవారం రాయచోటి పట్టణంలో హెల్మెట్ ధారణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లా ఎస్పీ స్వయంగా హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కడప రింగ్ రోడ్ వద్ద ప్రారంభమై, శివాలయం చెక్ పోస్ట్ మీదుగా బంగ్లా వరకు ఉత్సాహంగా సాగింది. పోలీసు అధికారులు, సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, విద్యా సంస్థల ప్రతినిధులు మరియు పట్టణ బైక్ మెకానిక్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా నినాదాలతో ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహన ప్రమాదాల్లో జరిగే మరణాలలో అధిక శాతం తలకు గాయాలు కావడం వల్లే జరుగుతున్నాయి. ఐఎస్ఐ ముద్ర కలిగిన హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుండి 80శాతం పైగా తప్పించుకోవచ్చు. అతివేగం ఆపదకు మూలమని, యువత అత్యుత్సాహంతో బైక్ రేసింగ్‌లు చేసి విలువైన ప్రాణాలను బలి తీసుకోవద్దని కోరారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు గాను, హెల్మెట్ ధరించని వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపకూడదనే నిబంధనను కచ్చితంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి , రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ , ట్రాఫిక్ సి.ఐ. కులాయప్ప, రాయచోటి పట్టణ మరియు రూరల్ సి.ఐలు చలపతి, రోషన్, లక్కిరెడ్డిపల్లి సి.ఐ. కృష్ణంరాజు నాయక్, ఎం.వి.ఐ. సుబ్బరాయుడు, పలువురు ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని, రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా అన్నమయ్య జిల్లాను తీర్చిదిద్దాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయి

- క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం
- రోడ్డు భద్రతలో భాగంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి హెల్మెట్లు అందజేయడం అభినందనీయం
- జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ముగింపు వేడుకల్లో జిల్లా కలెక్టర్

కడప క్రైం, జనవరి 6, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ - 2025 ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ సిబ్బందికి హెల్మెట్లను అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు సేఫ్టీ సమావేశంలో ఎస్పీ ఒక ప్రతిపాదన చేయడం జరిగిందని జిల్లాలో దాదాపు 700 నుంచి 800 మంది యువకులు తలకు గాయంతో ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాలను నివారించేందుకు పోలీసు సిబ్బందికి హెల్మెట్లు ఇవ్వనున్నట్లు తెలిపిన ఎస్పీ వాటిని అందజేసే మంచి అవకాశం ఇవ్వడం పట్ల సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరు జిల్లా పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2025 ముగింపు వేడుకల కార్యక్రమానికి ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆటలు ఒత్తిడిని, మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఆరోగ్యం మెరుగై కుటుంబం, సమాజం సంతోషంగా ఉండేలా తీర్చిదిద్దవచ్చని జిల్లా కల్టెర్ పేర్కొన్నారు. క్రీడల్లో ఓవరాల్ వ్యక్తిగత టీం ఛాంపియన్‌షిప్ విభాగంలో విజేతలకు కలెక్టరు అభినందనలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ గత 4 రోజులుగా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో క్రీడాస్ఫూర్తిని చాటారని పోలీసు క్రీడాకారులను అభినందించారు. నూతన సంవత్సరం రోజున ప్రారంభించిన క్రమశిక్షణ, అంకిత భావాన్ని ఏడాది చివరి వరకు కొనసాగించాలని ఆకాంక్షించారు. స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా డీఏఆర్ జట్టు నిలవగా వ్యక్తిగత విభాగంలో ఛాంపియన్‌గా కానిస్టేబుల్ ఎల్.సతీష్, కడప సబ్ డివిజన్ టీం ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ప్రకాష్‌బాబు, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) రమణయ్య, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, పులివెందుల డీఎస్పీ మురళీ, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, ఆర్ఐలు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

వీరపునాయునిపల్లె జనవరి06, ప్రభాత వార్త :

వీరపునాయుని పల్లెలోని డిగ్రీ కళాశాల నందు ఉల్లి రైతుల నష్టపరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అయినటువంటి సవితమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్యరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతులు తీవ్రమైన నష్టం రావడంతో ప్రభుత్వము ఎకరాకు 20000 చొప్పున నష్టపరిహారాన్ని అందించిందని ఆయన తెలిపారు పక్కనే సర్వరాయ సాగర్ ప్రాజెక్టు ఉన్నప్పటికీ రైతులకు సాగు నీరు అందించేందుకు పంట కాలువల లేవని ఈ విషయమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పంట కాలువలను త్రవ్వించి సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతులు పంట చేతికొచ్చే సమయానికి సరైన ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవడం తన దృష్టికి వచ్చిన వెంటనే ఇన్చార్జి మంత్రి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రితో మాట్లాడి కర్నూలు రైతులకే కాదు కడప రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని తెలపడంతో ముఖ్యమంత్రి నష్టపరిహారం పంపిణీ చేశారని ఆయన తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా హార్టికల్చర్ అధికారులు., జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పులివెందుల ఆర్డీవో మండల స్థాయి అధికారులు రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

టీకాలతో ప్రాణాంతక
వ్యాధులను దూరం చేయొచ్చు

పులివెందుల జనవరి 6 ప్రభాత వార్త :

సరైన సమయంలో టీకాలు ఇవ్వడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను దూరం చేయవచ్చని కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుంచి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రసన్నలత అన్నారు. సింహాద్రిపురం మండలం కోరుకుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు నగరి గుట్ట పీహెచ్ సి నందు జరిగిన ఆషా డే సమావేశానికి ఆమె హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుల్ ఇమ్యూనైజషన్ మరియు విటమిన్ ఏ సప్లిమెంటేషన్ మరియుగవర్నమెంట్ హాస్పిటల్ డెలివరీస్, మానేజ్మెంట్ హైరిస్క్ ప్రెగ్నెన్సీస్, ఈ ఆశా యాప్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం లో చంటి బిడ్డలకు డ్యూ డేట్ ప్రకారం టీకాలు వేసినట్లయితే 13 ప్రాణాంతక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే ఆశలు మాత శిశు సంరక్షణలో తప్పక భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఈసీ ని ఇంటింటి నందు సర్వే చేసి అన్ని సేవలు అందించాలన్నారు. హెచ్చియన్సీ,హెచ్చివైసి సేవలు అందించాలన్నారు. ఎన్ సి డి 4.0 సర్వే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు క్వాలిటీగా చేసి సస్పెక్ట్ కేసులకు మెడికల్ ఆఫీసర్ దగ్గర చూయించి పాజిటివ్ వస్తే వెంటనే చికిత్స ఇప్పించాలని తెలిపారు. అలాగే అన్ని కేసులను ఫాలోఅప్ చేయాలన్నారు. మూడు సంవత్సరాల లోపల పిల్లలకు 4 డీలపై క్షుణ్ణంగా పరిశీలించి డాక్టర్ దగ్గరికి రెఫర్ చేయాలన్నారు. ఆర్ సి హెచ్ టు నందు అన్ని రకాల అప్డేట్స్ ఉన్నందున ప్రతి ఒక్కరు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని చేయాలన్నారు. అలాగే అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధుల నుండి తప్పించుకోవచ్చని. తెలిపారు. ఆశ యాప్ ను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, స్రవంతి, స్నేహప్రతుషా, ఖాధర్ భాషా ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం

వేంపల్లె:జనవరి:06(ప్రభాత వార్త)

స్థానిక ఆర్టిసి బస్టాండ్ ప్రాంతంలోని గాండ్లవీధిలో వెలసిన సద్గురువు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు నాయీ బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వి.వెంకటరత్నం అన్నారు. మంగళవారం వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. యువజన విభాగం గౌరవాధ్యక్షుడు గుడిపాడు సిద్దయ్య, ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, కార్యదర్శి గంగాధర్, హరి, మణికంఠ, పీరయ్య, చంద్రబాబు, వెంకటశివ, చెంద్రాయుడు, యువజన సంఘం అధ్యక్షుడు ప్రదీప్, పెద్ద రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు నిందితుల అరెస్టు

పట్టుబడిన నిందితులతో పీలేరు అటవీ అధికారులు

పీలేరు జనవరి 6 ప్రభాతవార్త:

అడవుల్లో వన్య ప్రాణులను వేటాడి వాటి పొలుసులతో వ్యాపారం చేస్తున్న ఏడుగురు నిందితులను పీలేరు అటవీ అధికారులు అరెస్టు చేశారు. మంగళవారం అన్నమయ్య జిల్లా, పీలేరు రేంజి అధికారి జయప్రసాద్ రావు మంగళవారం మీడియాకు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 5న అన్నమయ్య జిల్లా, రాజంపేట డిఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, సబ్‌డిఎఫ్ఓ శ్రీనివాసులు ఆదేశాలతో పీలేరు రేంజి అటవీ సిబ్బంది, నాగపూర్ కు చెందిన డైరెక్టరేట్ అఫ్ రెవిన్యూ ఇంటెలిజెన్స్ (డి.ఆర్.ఐ) అధికారులు కలసి పీలేరు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్, లాడ్జిలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అక్కడున్న వివిధ ప్రాంతాలకు చెందిన నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కంభంవారిపల్లి మండలం, మసంవరిపల్లికి చెందిన మాచమ్ రెడ్డప్ప అనే వ్యక్తి ఈ వ్యవహారాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు గుర్తించారు. అతనితో పాటు చిన్నగొట్టిగల్లు మండలం, సిరిగలవారిపల్లికి చెందిన నాచకూరి రమణ, రేగళ్కకు చెందిన కాదం చంద్రశేఖర్ సదుం కొత్తపల్లికి చెందిన నాచుకురి భాస్కర్, రాజా, పెనుమూరు మండలానికి చెందిన పచ్చికాపలం గోపి, పాలమంద రెడ్డివారిపల్లికి చెందిన నచ్చకూరి రవి, సదుం కొత్తపల్లికి చెందిన బత్తల సురేష్ లను ఆదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితుల నుంచి 18.740 కిలోల అలుగు పొలుసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ముద్దాయిలను పీలేరు కోర్టులో హాజరుపరిచారు.

అన్నా క్యాంటీన్ పరిశీలన

ఎర్రగుంట్ల జనవరి 6, ప్రభాతవార్త :

అన్న క్యాంటీన్‌ను మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కమిషనర్ శేష ఫణి పరిశీలించారు. అల్పాహారం తింటున్న వారితో స్వయంగా మాట్లాడారు. నిర్వాహకుల సేవలపై ఆరా తీశారు. మెనూ ప్రకారం నిర్వహణ జరగాలన్నారు. శుభ్రత పాటిస్తూ శుద్ధి చేసిన తాగునీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. అక్కడ అల్పాహారాన్ని తిన్నారు.

ఎస్టియు డైరీ,స్టడీమెటీరియల్ ఆవిష్కరణ

కలసపాడు, జనవరి 6 ప్రభాతవార్త:

ఎస్టియు రూపొందించిన డైరీ , స్టడీమెటీరియల్ ఉపాధ్యాయులకు పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఎంఈఓలు పి.ఎం.ప్రేమ్ సాగర్, ఎస్.మస్తాన్ వలి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు ఎన్.వి.రమణయ్యలు తెలిపారు. మంగళవారం కలసపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎస్టియు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్టీయూ డైరీ మరియు స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోనే కాకుండా, విద్యార్థులకోసం స్టడీమెటీరియల్ రూపొందించడం ఒక మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. గత సంవత్సరం కూడా ఎస్టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడి ఉత్తీర్ణతా శాతం, మార్కుల శాతం పెరగడంలో తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్,పుల్లయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, వెంకటరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు,శివారెడ్డి, సత్యనారాయణ,ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,జిల్లాకమిటీ కన్వీనర్లు బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి, మండల ఆర్థిక కార్యదర్శి గురుప్రసాద్, వినోద్ కుమార్, మండలశాఖ గౌరవాధ్యక్షులు రమణ,భాస్కర్ రెడ్డి,గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు, మండలశాఖ కార్యవర్గసభ్యులు రమాదేవి, గుల్జార్ బేగం, మణిమాల,శైలజ, వైష్ణవి, ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

కలసపాడు, జనవరి 6 ప్రభాతవార్త:

రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్యమని రైతులకు ఎటువంటి భూ సమస్య లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాసు బుక్కులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిందని బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని పెండ్లి మరి, పంచాయతీలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మండలంలో సుమారు 4000 పాసుబుక్కులు వచ్చాయన్నారు ప్రభుత్వ రాజముద్రతో కొత్తగా ముద్రణ ఏమైనా తప్పులు ఉంటే సవరణ చేయాలని ఆదేశించిందన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసుబుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్ సిలో ఆశ డే

కలసపాడు, జనవరి 6 ప్రభాతవార్త:

ప్రతి నెల మొదటి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిపే ఆశ డే నిర్వహించదమైందని కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శైలజ, సాయి తేజలు తెలిపారు. సమావేశంలో వారు మాట్లాడుతూ టీకాల ప్రాముఖ్యత ఉపయోగాలు, వ్యాధి నిరోధక టీకాల పట్టిక, టీకాల వల్ల కలుగు లాభాలు, బిడ్డ ఆరోగ్యం, తదుపరి నెలలో వేయదలచిన టీకాలు, గర్భవతికి ఇచ్చే ఎం.సి.పి బుక్ గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవాలని, తగిన పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, ఆరోగ్య కార్య కర్తలు రాములమ్మ, సి.హెచ్.ఓలు, ఆశలు పాల్గొన్నారు.

శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

బ్రహ్మంగారిమఠం జనవరి 06 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి నివ్వు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి మంగళ వారం, శుక్రవారం, ఆదివారం రోజున శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి గుడి చుట్టూ ఊరేగింపుగా రథోత్సవంను దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి అన్నారు. మంగళవారం ఉభయ దాతలైనా మైదుకూరు వాస్తవ్యులు పాలెం సుబ్బారాయుడు వారి ధర్మపత్నిని నారాయణమ్మ మరియు భక్తుల మధ్య,రథోత్సవంను నిర్వహించాము,అమ్మవారి రథోత్సమును అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ పూజారి, పూజారి మిథున్, సిబ్బంది నాగలింగా చారి గురుప్రసాద్,చిన్న సుబ్బారాయుడు,భక్తులు తదితరులు పాల్గొన్ని రథోత్సవంను జయపదం చేశారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

పులివెందుల , జనవరి 6 , ప్రభాతవార్త :

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అధ్యాపకుడు డాక్టర్ జాకీర్ భాష అన్నారు. పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఐదవ రోజు మంగళవారం గ్రామంలో "చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ప్రదర్శన కార్యక్రమం" నిర్వహించారు. అనంతరం "ఆహార ఉత్పత్తులలో కల్తీని కనుగొనే ప్రదర్శన" నిర్వహించారు. నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అతి సులువుగా రాగి లడ్డు, మల్టీమిల్లెట్ ఫ్లోర్ (మిశ్రమ చిరుధాన్యాల పిండి) మొదలగు ఇతర చిరుధాన్యాల ఆహార పదార్థాల తయారీ విధానాలు స్వయంగా ప్రదర్శన చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన గ్రామస్థులు, కళాశాల జాతియ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్. జాకిర్ బాషా, నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి

వేంపల్లె:జనవరి 06:(ప్రభాత వార్త)

ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తులసిరెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష పరిరక్షణకు జీఓ 85 ని వెంటనే రద్దు చేయాలని, తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ఉద్యోగాల్లో, ఉన్నత విద్యా ప్రవేశాల్లో రెండు శాతం అదనపు మార్కులు కలపాలని కోరారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ విషయంపై ద్వంద ప్రమాణాలు పాటిస్తుందని మండిపడ్డారు. అమ్మ భాషతోనే అభివృద్ధి, భాషాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని సిఎం చంద్రబాబు చెప్పడం హర్షణీయం, కానీ ఆచరణలో ఆ విధంగా లేదన్నారు. గత వైకాపా పాలనలో జీఓ 85 జారీ అయిన, ప్రస్తుతం కూటమి పాలనలో కూడా కొనసాగడం తెలుగుభాషకు తీరని ద్రోహం అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పైన, తెలుగుభాష పైన ఏమాత్రం గౌరవం, అభిమానం ఉన్న వెంటనే ఆ జీఓ ను రద్దు చేస్తూ తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డా.సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేశు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి లేదు

పులివెందుల, జనవరి 6 , ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వ పాలనలో దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి కూడా లేదని, కృష్ణా జలాలు పులివెందులకు తెచ్చిన ఘనత వైఎస్ కుటుంబీకులదే అని,జూద స్థావరాల నుంచి వచ్చే వాటాల విషయమై మీ అనుచరుల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా మీ వారే పోలీస్ లకు ఫిర్యాదు చేసుకొని అరెస్ట్ అయితే పోలీస్ వారి పైనే దాడి చేసిన ఘటన నుంచి ప్రజలను డైవర్షన్ చేయడానికి బోగస్ బిటెక్ విమర్శలు చేస్తున్నాడు అని వైసీపీ నేతలు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,వైస్ చైర్మన్ హఫీజ్ , మార్కెట్ యార్డ్ మాజి చైర్మెన్ గోటూరు చిన్నప్పలు అన్నారు. స్థానిక సీఎం క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అవినాష్ రెడ్డి ప్రెస్ మీట్ కు కౌంటర్ ఇవ్వడానికి బోగస్ రవి ఏ నగరంలో ఉన్న స్థావరానికి వెళ్లి సలహాలు తీసుకొని వచ్చాడో దాదాపు వారం పైన సమయం పట్టిందా లేక జూద స్థావరాల నుంచి వచ్చే వాటాల విషయమై మీ అనుచరుల మధ్య వచ్చిన మనస్పర్థల కారణంగా మీ వారే పోలీస్ లకు ఫిర్యాదు చేసుకొని అరెస్ట్ అయితే పోలీస్ వారి పైనే దాడి చేసిన ఘటన నుంచి ప్రజలను డైవర్షన్ చేయడానికి ఇప్పుడు కౌంటర్ గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. బోగస్ మాటలు మానుకోవాలి అని కేవలం కల్లబొల్లి మాటలు, అక్రమాలు , దౌర్జన్యాలు తప్ప ఒక్క రూపాయి అభివృద్ధి లేదు మన ప్రాంత ప్రజలకు మంచి చేసింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నూరు భాషా సంఘ అధ్యక్షుడు రసూల్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ రెడ్డి , కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాల పంపిణీ

సుండుపల్లె ,జనవరి 06,ప్రభాతవార్త :

మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామం భైరవ గుట్ట ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి పట్టాదారులకు ప్రభుత్వ రాజ ముద్రతో కూడిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, డీటీ వినిత్ రెడ్డి హాజరై రైతులకు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు), సుబ్బరామయ్య, వెంకటేష్ నాయుడు, శివకుమార్ నాయుడు,నాగ సుబ్బయ్య, యూనియన్ భాష, వెంకట రామరాజు, చంద్రశేఖర్ రాజు, పాపరాజు, సదాశివరాజు, రామచంద్రయ్య, ఆనంద్ రెడ్డి, నాగార్జున ప్రతాప్ రెడ్డి, జనసేన రెడ్డి రాణి, రామ శ్రీనివాసులు,వీఆర్వో రవికుమార్, వీఆర్ఏలు వెంకటరమణ, రామచంద్ర, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

వేంపల్లె :జనవరి:06(ప్రభాత వార్త)

వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చింతలమడుగుపల్లి సొసైటీ సిఇఓ డి.రామిరెడ్డి మాట్లాడుతూ ధీర్ఘకాల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ల కాలంలో వేతన సవరణ చేయాలని, 2019 ఏడాది తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులరైజ్, ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే తమ పదవి విరమణ కాల పరిమితిని 62 ఏళ్లు, గ్రాట్యూయిటీ రూ.10 లక్షల వరకు పెంచాలని కోరారు. వీటి వల్ల ప్రభుత్వానికి ఎలాంటి భారం పడదన్నారు. అయితే వీటి కోసం గత రెండేళ్లుగా కమిషనర్ ని కోరడం జరిగిందని, ఆన్లైన్ నమోదు చేస్తే వీటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్లమడక సొసైటీ సిఇఓ సి.వెంకటయ్య, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ ని విమర్శించే అర్హత రోజాకు లేదు

వేంపల్లె :జనవరి:06:(ప్రభాత వార్త)

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే అర్హత మాజీ మంత్రి ఆర్కే రోజాకు లేదని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం ఆయన జనసైనికులతో కలిసి మాట్లాడారు. గడిచిన ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి విజయం ధంకా మోగించిన ఘనత తమ అధినేత డీసిఎం పవన్ ది అని, తనదైన శైలిలో ముందుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ దేశంలోనే మచ్చలేని, ఇతరులకు ఆదర్శంగా పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారన్నారు. మరోసారి పవన్ కళ్యాణ్ పైన, జనసైనికులు, వీర మహిళలను అవమాన పరిచే విధంగా విమర్శల ఆరోపణలు చేస్తే ఊరుకోమని, క్షమాపణలు చెప్పే వరకు వదలమని హెచ్చరించారు. మాజీ మంత్రి రోజా తన నోరును అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, నరసింహారెడ్డి, చాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పదిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

దువ్వూరు, జనవరి 06, ప్రభాతవార్త:

ఈ ఏడాది మార్చిలో జరగబోయే 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని డిప్యూటీ డిఈఓ మీనాక్షి అన్నారు. మంగళవారం దువ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్, అలాగే కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల కార్యాచరణ ప్రణాళికలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పదవ తరగతిలో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత అయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థుల పాస్ అయ్యేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికతో సిద్ధం కావాలని సూచించారు.

సుబ్రమైన నీటిని విద్యార్థులకు అందించండి

లక్కిరెడ్డిపల్లి జనవరి 6 ప్రభాతవార్త

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టే సమయంలో శుభ్రమైన నీటిని అందించాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లల్లో ఎలాంటి మలినాలు లేని నీటిని విద్యార్థులకు అందించాలన్నారు అంతే కాకుండా ప్రతి రోజు నీటిని పరిశీలించి విద్యార్థులకు ఇవ్వాలన్నారు శుభ్రమైన నీటిని అందించకపోతే ఆ నీరు త్రాగడం వల్ల విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు కాబట్టి ప్రధానోపాధ్యాయులు గెట్టి చర్య తీసుకొని ప్రతిరోజు నీటిని పరిశీలించి విద్యార్థులకు శుభ్రమైన నీటిని అందించాలన్నారు. మధ్యాహ్న భోజన సమయము త్రాగునీరు సమయంలో ప్రధానోపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అనంతరం ప్రధా నోపాధ్యాయునికి నీటిని పరిశీలించే కిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు చక్రా నాయక్ వెంకటసుబ్బయ్య ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ ఆర్ డబ్ల్యూ డిఈ దివ్య ఏఈ కిషోర్ కుమార్ ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

కేజిబీలో పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

నిమ్మనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

మండలంలోని కస్తూరిబా పాఠశాలలో ఉపాధ్యాయుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ పద్మావతి మంగళవారం తెలిపారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముష్టూరు పంచాయితీలోని కస్తూరిబా పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రైమరీ టీచర్ 1, అసిస్టెంట్ కుక్ 1 పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదిలోగా ఎంఆర్సిలో పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించాలన్నారు.

సమస్యల పరిష్కారం కొరకు నిరసన

పీలేరు జనవరి 6 ప్రభాతవార్త:

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

జోనల్ కమిటీ పిలుపు మేరకు కడప జోన్ వ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై మంగళవారం పీలో డిపో గేటు వద్ద ఎన్ఎంయు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన ప్రమోషన్ ఇవ్వాలన్నారు తిరుపతి కడప జిల్లాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు వివిధ కేటగిరిలో ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు సిబ్బందికి గ్రేడ్ వన్ ప్రమోషన్లు మంజూరు చేయాలన్నారు టెక్నాలజీ కనుగుణంగా టోల్ ఫ్రీ మెటీరియల్ తెప్పించాలన్నారు మహిళా సిబ్బందికి రెస్ట్ రూమ్ కల్పించాలన్నారు ఖాళీలు భర్తీ చేయాలన్నారు చెల్లించాలన్నారు సమస్యల పరిష్కారం కోసం స్థానిక డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సివి రమణ ఆదినారాయణ సుబ్బరామయ్య హరినాథ్ రఘు సునీల్ గ్యారేజ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా 4వ విడత రీ సర్వే

సిద్దవటం జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని లింగంపల్లి, మూలపల్లి, నేకనాపురం గ్రామాలలో జరుగుతున్న 4వ విడత రీ సర్వే ను సర్వేయర్లు వేగవంతంగా నిర్వహిస్తున్నారని మండల సర్వేయర్ సోమశేఖర్ తెలిపారు. మండలంలోని నేకనాపురం గ్రామంలో మంగళవారం జరిగిన రీ సర్వే ను మండల సర్వేయర్ సోమశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ మాట్లాడుతూ మండలంలోని లింగంపల్లి, మూలపల్లి, నేకనాపురం గ్రామాలలో 4257.33 ఎకరాల భూమిలో రీ సర్వే జరుగుతుందన్నారు. రైతులు తమ భూములకు సంబందించిన పత్రాలను సర్వేయర్లకు చూపించినట్లయితే ఆయా భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల క్రితం సర్వే జరిగిందని ప్రస్తుతం 4వ విడత సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. చనిపోయిన పట్టా భూములు కలిగిన రైతులు ఎవరైనా ఉంటే వారి వారసులు మ్యూటేషన్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రేణుక, గ్రామ సర్వేయర్లు రవితేజ, ఉదయ్ కుమార్ వీఆర్ఏలు సుబ్బరాయుడు అమరావతి రైతులు పాల్గొన్నారు

ప్రజలు సంతోషంగా ఉన్నారు

సదం జనవరి 6 ప్రభాతవార్త

పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

జగన్ బొమ్మ లేకుండా రైతులకు పట్టా దారు పాసు పుస్తకాలు పంపిణీ చేయడం తో ప్రజలు సంతోషంగా ఉన్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం కంభంవారిపల్లి పంచాయతీ లో గ్రామ ప్రజలు , టీడీపీ కార్యకర్తలు మరియు సచివాలయ సిబ్బంది సమక్షంలో రాజముద్ర కలిగిన పాసు పుస్తకాల పంపిణీ చేశారు .గత ప్రభుత్వం పాసు పుస్తకాలపై జగన్ బొమ్మని ముద్రవేసి పంపిణీ చేశారనీ, ఇప్పటి కూటమి దాన్ని సవరించి రాజ ముద్ర వేయడాన్ని రైతులు సంతోషంతో స్వీకరించారనీ చెప్పారు.కార్యక్రమంలో మండల టీడీపీ కార్యకర్తలు మనోజ్ కుమార్ రెడ్డి, రవి రెడ్డి,సహదేవ, నారాయణ, నవీన్, వెంకటరమణ నాయుడు, హరిప్రసాద్, మహేంద్రనాయుడు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిప్సంతో వేరుశెనగ అధిక దిగుబడులు

కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

స్పింకర్లు, డ్రిప్‌లను పరిశీలిస్తున్న దృశ్యం

వేరుశెనగ పూతదశలో ఎకరానికి 200కిలోల జిప్సంను వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నమయ్యజిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ తెలిపారు. మంగళవారం కురబలకోట మండలం తెట్టు గ్రామంలోని వేరుశెనగ పంటకు స్పింకర్లు, డ్రిప్‌ల ద్వారా సాగుచేసిన పొలాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పింకర్లు, డ్రిప్‌ల ద్వారా సాగుచేయడం వల్ల నీరు ఆధా సమయం ఆదాతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చునని స్పింకర్ల డ్రిప్‌లకు ప్రభుత్వం రాయితీపై రైతులకు సరఫరా చేస్తుందని తెలిపారు. రైతులు చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచాలని కోరారు. కురబలకోట తెట్టులోని ఎఫ్‌పిఓల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఎఫ్‌పిఓలో ఎరువుల నిల్వలను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అగ్రికల్చర్ ఆఫీసర్ నవంత్, కురబలకోట ఏఓ వినుత, ఏఏఓ పవన్, రైతులు పాల్గొన్నారు.

8న కురబలకోట మండల సమావేశం

కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

కురబలకోట మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. ఇన్‌చార్జ్ ఎంపిపి ఎంజి.భూదేవి అద్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈసమావేశానికి వివిధశాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు హాజరవ్వాలన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

గాలివీడు, జనవరి 6(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని స్థానిక గాలివీడు శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ అమీరుద్దీన్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. గ్రంథాలయంలోని సౌకర్యాలపై పాఠకులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాఠకులకు అందుబాటులో ఏ పుస్తకాలున్నాయి. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఏ పుస్తకలు తెప్పిస్తున్నారు. తదితర అంశాలను పరిశీలించారు. డిపాజిట్లు పెంచమని సూచించారు. మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయం సెస్ బకాయిలు వసూలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గాలివీడు, జనవరి 6(ప్రభాతవార్త):

గాలివీడు మండలంలో యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజార్పతినిధులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామీణ యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఈ టోరనమెంట్లో పాల్గొననున్నాయి.

జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘన స్వాగతం

ఒంటిమిట్ట జనవరి 06 (ప్రభాతవార్త

కడప జిల్లా ఇంచార్జ్ మంత్రి సవితకు మండల కేంద్రమైన ఒంటిమిట్టలో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం వెనుక భాగంలో మంగళవారం మండల స్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఒంటిమిట్టకు చేరుకోవడంతో తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, స్థానిక నాయకులు కార్యకర్తలు ఇన్చ

రాజముద్రతో పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ

చిన్నమండెం జనవరి 6 ప్రభాతవార్త:

మల్లూరు గ్రామంలో రాజముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాసుబుక్కులను మంగళవారం రైతులకు టీడీపీ మండల అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప, తహశీల్దార్ నరసింహులు, సర్పంచ్ నజీర్ భాషాలు రైతులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో రైతులు అనేక అవస్థలు పడ్డారని, కూటమి ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో ఆర్భాటాలు తప్ప రైతుల విషయంలో ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మేలు చేసే విధంగా పాలన అందిస్తుందని నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూగి రెడ్డెప్ప, గ్రామ అధ్యక్షులు తిమ్మారెడ్డి, సర్పంచ్ నజీర్ బాషా, కాయుమ్, బాబ్జి,సిద్దయ్య, టీడీపీ నాయకులందరు పాల్గొన్నారు.

టీకాల ప్రాముఖ్యత పట్ల అవగాహన

కె.వి పల్లి జనవరి 6 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో చింతపర్తిలో వ్యాధినిరోధక టీకాలు బిడ్డలకు జన్మహక్కు అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. మండలంలోని చింతపర్తి పీ.హెచ్.సి.లో నిర్వహించిన ఆశడేలో భాగంగా ఆశాకార్యకర్తలకు వ్యాధినిరోధక టీకాల ప్రాముఖ్యత, ఆస్పత్రి ప్రసవాలా అవసరం పై అవగాహన డాక్టర్ జులేక బేగం ఆధ్వర్యంలో కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు శిశువులు, పిల్లలలో మరణాల మరియు అనారోగ్యపు సంఖ్యను తగ్గించడానికి, ప్రాణాంతక వ్యాధుల పట్ల వ్యాధి నిరోధక శక్తిని పెంచడానికి పూర్తి వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. అరుణ, పర్యవేక్షకులు భానుబి, బహుద్దీన్, ఏఎన్ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజంలో సేవలో మేఐహెల్ప్యు ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యుఐ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు స్పందించి మంగళవారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, అశోక్ కుమార్, కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు, సుమన్ బాబు, ప్రసన్న కుమార్, కిరణ్ కుమార్, నరేంద్ర తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధమ చికిత్స కేంద్రాలపై మెరుపు దాడులు

తొండూరు జనవరి 6 ప్రభాతవార్త :

గ్రామంలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై మండల చుట్టుపక్క ప్రజలు జిల్లా కలెక్టర్‌కి పిర్యాదులు చేసినందున కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలతో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గ్రామంలోని మూడు ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రథమ చికిత్స కేంద్రాలపై పోలీసు వారికి మరియు మండల మెజిస్ట్రేట్ తహసిల్దార్ వారికి పిర్యాదు చేసి సీజ్ చేసి, నోటీసులు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, ఉప జిల్లా వైద్య ఆరోగ్య కార్యాల సిబ్బంది నరేష్,శేఖర్, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన ఏఎస్ఐ

పుంగనూరు రూరల్ జనవరి 6 ప్రభాతవార్త

గుర్తుతెలియని వృద్ధుని శవానికి అంత్యక్రియలు నిర్వహించి ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ గొప్ప మనసు చాటుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వృద్ధుడు సోమవారం మృతి చెందారు. మృతుడికి సంబంధించిన బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పుంగనూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ స్పందించారు. మున్సిపల్ కార్మికుల సహకారంతో మంగళవారం వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించారు. అనాథగా మృతి చెందిన వ్యక్తికి స్వయంగా ముందుండి అంత్యక్రియలు చేయించిన ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ ను స్థానికులు అభినందించారు.

శ్రీవారి నిత్యన్నదానానికి కూరగాయలు వితరణ

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

కూరగాయలు పంపుతున్న దృశ్యం

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వెంగమాంబ నిత్యన్నదాన పథకానికి మదనపల్లె బలిజ సేవా సమితి, తంగాల వేణుగోపాల్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 15టన్నుల కూరగాయలను వితరణ చేసినట్లు మార్కెట్‌యార్డు ఛైర్మెన్, బలిజ సేవాసమితి నాయకులు జంగాల శివరామ్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌యార్డులో శ్రీవారి అన్నదానం ట్రస్టు నుంచి వచ్చిన వాహనంలో కూరగాయాలను నింపారు. ఈ సందర్భంగా బలిజసంఘం సేవాసమితి నాయకులు మాట్లాడుతూ శ్రీవారినిత్యన్నదాన పథకానికి కూరగాయలు పంపడం పూర్వజన్మ సుకృతం అన్నారు. స్వామివారి ఆశీస్సులతో భక్తులకు కూరగాయలు పంపడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు బిపిఎల్.విజయకుమార్, భాస్కర్, పి. సూర్యనారాయణ, శ్రీనివాసులు, మదన్‌మోహన్, కోటారిపల్లె వేణు, రాజభవన్‌రాజా, జింకా వెంకటాచలపతి, బోర్‌వెల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెనెజులాపై అమెరికా దాడిని ఖండించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

నిరసన తెలుపుతున్న దృశ్యం

వెనెజులాపై అమెరికా చేస్తున్న దాడిని ఖండించాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మదనపల్లె మార్కెట్‌యార్డు నందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వభౌమత్వ దేవం మీద ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన అద్యక్షులు మదురో ఆయన కుటుంబాన్ని అక్రమంగా నిర్బందించి అమెరికాకు తరలించడాన్ని ఖండించారు. అమెరికా రాజ్యాంగ నియంతగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. వెనెజులాపై జరుగుతున్న దాడిని యావత్తు ప్రపంచం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ పేరుతో అమెరికా ఈ దాడులకు పాల్పడుతోందన్నారు. వెనెజులాపై జరుగుతున్న దాడి పట్ల బిజెపి, కాంగ్రెస్ రెండు పార్టీలు మౌనంగా ఉండడం పట్ల అర్థమేమిటని ప్రశ్నించారు. ఈ దురాక్రమైన దాడికి ప్రతి ఒక్కరూ ఖండించి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నరసింహులు, శ్రీనివాసులు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగదేవత విగ్రహాలకు పూజలు

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలోని గోశాలలో ఉన్న నాగదేవత విగ్రహాలకు మంగళవారం వైభవంగా పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, సాయిస్వామి, ఆలయ ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. మంగళవారం అశ్లేష నక్షత్రం కావడంతో రాహుకేతు సుబ్రమణ్యం స్వామికి, నాగదేవత విత్రహాలకు విశేషమైన అభిషేకలు నిర్వహించారు. ఇందులో భాగంగానే నాగదేవత విగ్రహాలకు పూజలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

జిల్లాగా ప్రకటించకపోతే పోరాటాలు చేస్తాం

కాంగ్రెస్, సిపిఐ, బహుజన, బిసి నాయకులు హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

రాష్ట్రంలోనే ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లెను జిల్లాగా ప్రకటించకపోతే పోరాటాలు కొనసాగిస్తామని కాంగ్రెస్, సిపిఐ, బహుజనసేన, బిసి నాయకులు హెచ్చరించారు. మంగళవారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు రెడ్డిసాహెబ్, మురళి, శ్రీచందులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సందర్భంగా మదనపల్లెను జిల్లాగా చేస్తానని హామీ ఇచ్చారని అయితే నేడు మదనపల్లె ప్రజల ఆకాంక్షను గౌరవించలేదన్నారు. మదనపల్లెను జిల్లా పరిపాలన కేంద్రంగా చేయడం బాదాకరమన్నారు. కూటమి ప్రభుత్వం మదనపల్లె ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందన్నారు. రేపు ప్రభుత్వం మారితే మదనపల్లె జిల్లా కేంద్రాన్ని మరో చోటికి మార్చరన్న గ్యారంటి ఏంటని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కక్ష సాధింపుకే కూటమి ప్రభుత్వం మదనపల్లె జిల్లా విషయంలో అన్యాయం చేసిందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే మదనపల్లెను అన్ని విధాల దెబ్బతిశారన్నారు. మదనపల్లెను జిల్లాగా ప్రకటించేంతవరకు పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.బాషా, మాదవ్, భూపతి, మహబూబ్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన డిప్యూటీ ఎంపిడిఓ

రామసముద్రం జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ సచివాలయాన్ని మంగళవారం డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ సందర్శించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి ముఖ్యమైన సలహాలు,సూచనలు ఇచ్చారు. ఇంటి పన్ను వసూలు, స్వామిత్వ సర్వే, ఐవిఆర్‌కాల్స్ పి.ఆర్‌ఒన్‌యాప్‌లో బాగంగా ట్యాంక్ క్లీనింగ్ క్లోరినేషన్, ఇంటింట చెత్త సేకరణ వాటిపైన సచివాలయ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు పంచాయతీ సెక్రెటరీ ఎం సాకమ్మ, రెడ్డిశేఖర్, మహిళా పోలీస్ శారధ, శ్వేత సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్‌లు హాజరయ్యారు. షెడ్డు ప్రాంగణంలో అరటి, కంది,మిరపకాయ మొక్కలు, పూలమొక్కలు, ఇతర కూరగాయలు పంటలను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

మైస్కూల్‌మై ప్రైడ్ కాన్సెప్ట్‌పై అవగాహన

రామసముద్రం జనవరి 6 ప్రభాతవార్త

మండలం లోని ఊలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె గ్రామ సమీపంలో ఉన్న కస్తూరిభాగాంధీ పాఠశాలను ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ మంగళవారం సందర్శించారు. రాబోయే 10 వతరగతి విద్యార్థులకు మై స్కూల్ మై ప్రైడ్ పై అవగాహన కల్పించారు. వీరు విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థి భాగ కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించి మీకు విద్య అభ్యసించిన ఉపాధ్యాయులకు, మీ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్, ప్రిన్సిపాల్ మస్తాన్ భీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

రజకులకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

కడప కార్పొరేషన్ జనవరి 6 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి నవ్యాంధ్రప్రదేశ్ ఇప్పటి వరకు 6 దపాలుగా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కేంద్రంలో 3 సార్లు ఎన్డీఏకి కు మద్దతు కూడా ఇచ్చింది. కానీ రజకుల సమస్యలను పరిష్కరించలేదు. ప్రతి ఎన్నికలలోను రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని వాగ్దానం ఇచ్చి అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు మాట తప్పుతున్నారని ఏపీ టూరిజం బోర్డు మాజీ డైరెక్టర్, వైసీపీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న విమర్శించారు. మంగళవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రజకుల అభివృద్ధి సంక్షేమ పథకాలను, ఎస్సీ రిజర్వేషన్ అమలును మరచి కేవలం ధోభిఘాట్లు, రజక ఆకాంక్ష సభల పేరుతో కాలయాపన చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలకే రజక ఫెడరేషన్ చెర్మన్ పరిమితమవడం రజకుల దౌర్భాగ్యమన్నారు. రజకులకు ఎస్సీ హోదా, ఎస్సీ రిజర్వేషన్ల కోసం 70 ఏళ్ళుగా ఎదురు చూస్తున్నారన్నారు. రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డిసిసి బ్యాంక్ ఎదుట రెండవ రోజు దీక్ష

రాయచోటి టౌన్ జనవరి 6 ప్రభాతవార్త

సహకార సంఘ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సహకార ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ది జు సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగస్తుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని సహకార సంఘాల ఉద్యోగస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా సహకార సంఘాల ఉద్యోగస్తులు మంగళవారము రాయచోటి పట్టణంలోని డిసిసి బ్యాంక్ ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగస్తుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని గత నెల రోజులుగా జరుగుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలను కమిషనర్ పట్టించుకోకుండా సహకార సంఘాల మీద ఉన్న అక్కసు తో సహకార సంఘాల ఉద్యోగస్తుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ 12వ వార్డ్ ఇంచార్జి లీ రామ్మోహన్ రెడ్డి మరియు కాంట్రాక్టర్ ఆంజనేయులు టిడిని నాయకుడు షేక్ జాఫర్ సంఘీభావం తెలి పారు.

పాసుబుక్కులు పంపిణీ

నిమ్మనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం గ్రామాల్లోనే పాసుబుక్కులు పంపిణీ చేస్తున్నట్లు ఆర్ఐ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంల 82మంది రైతులకు చౌకిళ్ళ వారిపల్లెకు చెందిన రైతులకు బుక్కులు పంపిణీ జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, విఆర్ఓ శ్రీనవాసులు, రెవెన్యూ సిబ్బది పాల్గొన్నారు.

కార్మికుల పథకాల అమలుకు చర్యలు తీసుకోవాలి

పుంగనూరు జనవరి 6 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమానికి కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేస్తున్న పథకాలు సమర్థంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు తోరం రాజు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగ కార్మికుల సంఘ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోరం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 200 మంది కార్మికులకు గుర్తింపు కార్డులు, 300 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. తోరం రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, మంజూరైన నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకంగా వినియోగించేలా చూడాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ రంగ కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాల అమలు, సంఘ బలోపేతం వంటి అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు.

పోలీస్ పహారాలో యూరియా పంపిణీ

సోమల జనవరి 6 (ప్రభాతవార్త)

మండలంలోని పలు రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం యూరియా పంపిణీ కార్యక్రమం జరిగింది. యూరియా కోసం రైతులు తోపులాట చేసుకోవడంతో పోలీసులు జోక్యం తో పంపిణీ కార్యక్రమం జరిగింది. సోమల, ఇరికిపెంట, పొదలకుంటపల్లి, 81 చిన్న ఉప్పరపల్లి, పెద్ద ఉప్పరపల్లి, నెల్లిమంద, కందూరు, వల్లిగట్ల రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయ శాఖ సిబ్బందికి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. మండలానికి 120 టన్నులు యూరియా వచ్చిందని, అవసరమైతే మరింత స్టాకు తెప్పించి రైతులందరికీ పంపిణీ చేస్తామని ఏవో తెలిపారు. ఎస్ఐ రమేష్ ఉదయం నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పర్యటిస్తూ తొక్కి సలాట లేకుండా యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు.

అట్రాసిటీ కేసుపై విచారణ చేపట్టిన డిఎస్పీ

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

బాధితులను విచారిస్తున్న డిఎస్పీ మహేంద్ర

ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుపై మదనపల్లి డిఎస్పీ మహేంద్ర విచారణ చేపట్టారు. పట్టణంలోని హైస్కూల్ వీధిలోని సిఎస్ఐ చర్చి కాంప్లెక్స్‌లో ఈనెల 4న పెయింట్ దుకాణం యజమాని గంగాధరంపై పెద్దకొండామర్రి శ్రీదేవి, రాజేష్‌రెడ్డి, చిన్నకొండామర్రి ఆటో డ్రైవర్ చెంగల్రాయుడులు దాడి చేసి దుకాణంలోని పెయింట్ డబ్బాలను తీసుకెళ్ళి, దుకాణాన్ని మూసేశారు. ఈమేరకు బాధితుని ఫిర్యాదుపై ఎస్ఐ నాగేశ్వరరావు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం విధితమే. ఈమేకు మదనపల్లి డిఎస్పీ మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. జరిగిన ఉదంతాన్ని బాధితుడు గంగాధరంను అడిగి తెలుసుకొన్నారు. దాడి జరిగిన ప్రాంతాలను ఆయన నిశితంగా పరిశీలించారు. పుంగనూరు రూరల్ సిఐ రాంభూపాల్, ఎస్ఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సంజీవనితో కుటుంబ ఆరోగ్య పరిరక్షణ

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

టాటా వారితోపాటు ప్రభుత్వం చేపడుతున్న ఈ సంజీవని కార్యక్రమంతో కుటుంబ సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ వుంటుందని జిల్లా వైద్యాధికారణి సుధారాణి అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అభా ఐడితో ఈసంజీవనీలో భాగస్వామ్యం చేసుకొంటే రోగి యొక్క వివరాలు నమోదు చేయబడుతాయన్నారు. అతని యొక్క పూర్తి డేటా అందులో పొంద పరచివుంటుందన్నారు. సాధారణంగా రోగికి వైద్య సేవ లందించి పంపుతారనీ, అయితే సంజీవనిలో నమోదు చేయిస్తే అతని యొక్క తర్వాత స్థితిగతులపై సైతం విచారణ వుంటుందన్నారు. ప్రభుత్వం చిత్తూరు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొందనీ, ఒకవేళ పుంగనూరు అన్నమయ్యలోకి వెళ్ళినప్పటికీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. లద్దిగం ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయనీ, స్థలం కోసం కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులు మోనా, నవీన్‌కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కుపాదం

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

అసాంఘీక కార్యక్రమాలపై ఉక్కు పాదంతో అణచివేస్తామని మదనపల్లి డిఎస్పీ మహేంద్ర అన్నారు. నూతనంగా అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారి చౌడేపల్లి పోలీస్టేషన్ ఆయన సందర్శించారు. పుంగనూరు రూరల్ సిఐ రాంభూపాల్, ఎస్ఐ నాగేశ్వరరావులు ఆయనకు ఘనస్వాగతం పలికి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత గంజాయికి బానిసలు కాకూడదన్నారు. అలాంటి వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో దుకాణాల ముందు వేసుకొన్న మట్టి వల్ల ట్రాఫిక్ సమస్య వుందని ఆయన దృష్టికి తీసుకెళ్ళగా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్‌లను వేయించి ఎవరైనా అసాంఘీక చర్యలకు పాల్పడుతుంటే చట్టపరంగా శిక్షిస్తామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పగడ్బంధీగా బందోబస్తు చేపడుతున్నట్లు వివరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలు

చౌడేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త

తోపుడు బండ్లనందిస్తున్న అధికారులు

స్వచ్ఛాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలుండాలని ఎంపిడిఓ లీలామాధవి అన్నారు. స్థానిక పరిపాలనా భవనంలో ఎ.కొత్తకోట, లద్దిగం, పెద్దకొండామర్రి, పెద్దయల్లకుంట్ల, చౌడేపల్లి, పుదిపట్ల పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా తడి, పొడి చెత్తలను సేకరించుకొనేందుకు తోపుడుబండ్లనందించారు. గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు ఇళ్ళకు వెళ్ళి చెత్తను సేకరించుకొని సమీపంలోని డంప్‌యార్డుల్లో వేయాలన్నారు. సమిష్టి కృషితో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కరెంటోళ్ల జనబాట

కలికిరి, జనవరి 6, ప్రభాతవార్త:

ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని కలికిరి మండలం మేడికుర్తి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్తు అధికారులు నేరుగా గ్రామంలో పర్యటించి పీఎం సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించడం, విద్యుత్తు బిల్లుల సమస్యలు, మీటరు సమస్యలు, సరఫరా అంతరాయాలు, కొత్త కనెక్షన్లు, పేరు మార్పు, లోడు మార్పు వంటి అంశాలపై వినియోగదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తామని కంపెనీ చీఫ్ జనరల్ మేనేజర్ జానకీరామ్ పేర్కొన్నారు. విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

గోకులం షెడ్లు ప్రారంభోత్సవం

తొండూరు జనవరి 6 ప్రభాతవార్త :

మండలం మల్లేల గ్రామంలో ఈరోజు ఉపాధి హామీ పథకంలో భాగంగా గోకులం షెడ్డును మల్లేల గ్రామ మాజీ సర్పంచ్ మరియు కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యనిర్వాహక సభ్యుడు చింతకుంట నాగిరెడ్డి మరియు తొండూరు మండలం సింగిల్ విండో అధ్యక్షుడు పందిళ్ళపల్లె సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తొండూరు మండలం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శివ మోహన్ రెడ్డి చేత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తొండూరు మండల ఉపాధి హామీ అధికారులు, మల్లేల గ్రామ తెలుగుదేశం కూటమి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత రాచమల్లుకు లేదు

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వైయస్ జేబీఉల్లా

ప్రొద్దుటూరు జనవరి 6 ప్రభాతవార్త

నియోజకవర్గంలో జూదాన్ని పెంచి పోషించి మేజులు వసూలు చేసిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నీతి నిజాయితీతో నియోజకవర్గంలో జూదం నిర్మూలన కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రె

జాతీయస్థాయి సైకిల్ పోలో పోటీలకు విద్యార్థులు

మదనపల్లి క్రైమ్ నవంబర్ 6 ప్రభాతవార్త.

జాతీయస్థాయిలో నిర్వహించే సైకిల్ పోలో క్రీడా పోటీలకు శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయారని కరస్పాండెంట్ గురుప్రసాద్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల నాలుగవ తేదీన మైదుకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైకిల్ పోలో క్రీడా టోర్నమెంట్ లో జిల్లా జట్టు తరుపున జ్ఞానాంబిక విద్యార్థుల జట్టు పాల్గొని రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన ఆర్ సమీరా, పి హరిత, ఎస్ సరిత లు పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచటంతో సెలెక్టర్లను వీరు ముగ్గురిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారన్నారు. వీరు ముగ్గురు ఈనెల 11వ తేదీన కడపలో నిర్వహించే జాతీయస్థాయి సైకిల్ పోలో టోర్నమెంట్లో రాష్ట్రం తరపున ఆడుతారని కరస్పాండెంట్ తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రమాదేవి, పిడి శరత్ నాయక్, జగదీష్ లు అభినందించారు.

రహదారి భద్రత వారోత్సవాలలో విద్యార్థులతో ర్యాలీ

బద్వేలు అర్బన్, జనవరి 6, ప్రభాతవార్త

పట్టణంలో రవాణా శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులతో రహదారి భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని నాగభూషణం కాలేజీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ నాలుగు రోడ్ల కూడలి వరకు కొనసాగింది. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారం నిర్వహించి రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బద్వేలు రవాణా శాఖ అధికారి శేఖర్ రావు, అర్బన్ సీఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య, ఎస్సైలు హాలో సూచనలు ఇస్తూ చిన్నపిల్లలు వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. యువతకు రోడ్డు భద్రతపై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబానికి ఆధారమైన ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమన్నారు. కావున వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శివకుమార్

పీలేరు జనవరి 6 ప్రభాతవార్త:

మండలాలలో రి సర్వే అయిన భూములకు ఎవరి హక్కు వారికే కల్పించే విధంగా ప్రభుత్వం రైతులకు పూర్తి భద్రత కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పీలేరు తహశీల్దార్ శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన పీలేరు మండలం కావలి పల్లి పంచాయతీ మద్దెల చెరువు పాలెంలో రెవిన్యూ అధికారులు, రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో అధికారిక చిహ్నంతో ముద్రించిన గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు సంబంధించిన ఆస్తులు వివరాలు వారికి చెందిన నూతన పాస్ పుస్తకాల్లో ఎలాంటి ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో వీటిని మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంతో నిజమైన రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు . రైతును రాజు చేయాలనే సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. భూములు రీ సర్వే జరిగిన క్రమంలో గ్రామంలోని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మురుగన్, విఆర్వో సిద్దయ్య, వెంకటేష్, రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన జిల్లా అధికారి

వీరపునాయుని పల్లి జనవరి06, ప్రభాత వార్త :

వీరపునాయనపల్లె మండలం యస్.పాలగిరి గ్రామంలో జరుగుతున్న పొలపిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీ చంద్రనాయక్ గారు హాజరు అయ్యారు. అయన కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి మరియు మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబుతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. మినుము మరియు పెసర పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలను, సాగు విధానాన్ని, మంచి వ్యవసాయ పద్ధతులను, చీడపీడల నివారణను వివరించారు. జీవన ఎరువులు వాడకాన్ని పెంచాలని తద్వారా భూమిలో సహజంగా పోషకాలు లభ్యమవుతాయని తెలిపారు. జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటివి దుక్కిలో వాడటం వలన తెగుళ్ల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. పప్పు ధాన్యాల పంట సాగులో రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుటకు జిగురు బట్టలను ఎకరానికి 20 చొప్పున వాడాలని అదేవిధంగా పక్షిస్థావరాల ఏర్పాటు, లింగాకర్షక బుట్టలను ఎకరానికి నాలుగు నుంచి 8 చొప్పున వాడినట్లయితే లద్దె పురుగు, పచ్చ శనగ పురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలియజేశారు. ప్రతి ఏప్రిల్ మే మాసాలలో భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది సేకరిస్తారని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏవో శ్యాం బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు గురు నాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

శ్రీ కోదండ రామాలయంలో ధనుర్మాస పూజలు

బద్వేలు అర్బన్ జనవరి 06 : ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డు అమ్మవారి శాల వీధిలో వెలసిన శ్రీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని ప్రతిరోజు ఆలయ ప్రధాన అర్చకులు న్నతగిశెట్టి సత్యనారాయణ శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తులసి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రెటరీ వల్లం కొండు సత్యనారాయణ, విశ్వనాదుల శ్రీరాములు, ట్రెజరర్ కొండపల్లి సాయికుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు, మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు లక్కి డిప్ ద్వారా పేరు వచ్చిన వారికి మహిళల చేతుల మీదుగా వారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పేర్ల కళ్యాణి బచ్చు నాగలక్ష్మి, కొండపల్లి నవ్య, తుమ్మలపెంట ప్రసూన, రాజీ,కొలిశెట్టి లక్ష్మి దేవి, మాలేపాటి నాగలక్ష్మి తో పాటు పలువురు మహిళలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సిబ్బంది కొరతపై నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ

మదనపల్లెక్రైమ్, జనవరి 6 ప్రభాతవార్త.

పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన ఓపి రిజిస్ట్రేషన్, ఇన్ పేషంట్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్, ఆక్సిజన్ ప్లాంట్, మెటర్నటీ వార్డు లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది కొరతకు సంబంధించి పూర్తిస్థాయిలో నివేదిక్ ఇవ్వాలని మెడికల్ సూపరింటెండెంట్ రమేష్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్య సేవల పట్ల ఎవరైనా నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్లలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలోని మందుల స్టోరేజ్ కు వచ్చే అన్ని రకాల మందుల వివరాలను ఈఔషధీ వెబ్ సైట్‌లో నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గైనిక్ వార్డును తనిఖీ చేసి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. డాక్టర్లు సమయానికి వస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా, ఎటువంటి భోజనం పెడుతున్నారు వంటి పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సిటి స్కాన్, ఎంఆర్ఐ తదితర మెడికల్ పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆసుపత్రి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ ప్రక్రియ వేగవంతంగా ఉండాలని చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుట్టిన పిల్లలకు కేటాయించిన సంరక్షణ విభాగాన్ని తనిఖీ చేసి అక్కడ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, సిబ్బంది కొరత, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, సైకియాట్రి, అనస్థీషియా తదితర విభాగాలకు డాక్టర్లు ఉన్నారా లేదా అని అడిగి, సిబ్బంది కొరత, మెడికల్ పరికరాలు పై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ట్రోఫీలు

చిన్నమండెం జనవరి 6 ప్రభాతవార్త:

మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంగళవారం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నందు గెలిచిన విజేతలకు 75 వేల రూపాయలు ప్రైజ్ మనీ మరియు రన్నర్‌ఆఫ్ కు 35 వేల రూపాయల ప్రైజ్ మనీని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి అందించి గెలిచిన జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటల పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ టోర్నమెంట్లో గెలిచిన విజేతలకు ట్రోఫీలు మరియు బహుమతులు అందించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని వలసపల్లె పంచాయితీ మొలకలదిన్నెలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రీసర్వే చేసుకొన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై వైఎస్.జగన్ ఫోటో ఉండేదని ఆ ఫోటోను తొలగించి రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వడం జరిగిందన్నారు. రీ సర్వేలో కూడా భూముల కొలతల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెవెన్యూ అధికారులు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతుల సాగు చేసే వ్యవసాయ పంటలకు కూడా సబ్సిడీతో పనిముట్లు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండలలోని వలసపల్లె, పోతబోలు, కొత్తవారిపల్లె, సిటిఎం, కాశీరావుపేట, మేకలవారిపల్లెలో 11మంది బాధితులకు ఎమ్మెల్యే సిఎం సహాయనిధి కింద రూ.18లక్షల చెక్కులను పంపిణీ చేశారు. భూ పంపిణీ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ నవీన్‌చౌదరి, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఉడాఛైర్మెన్

మదనపల్లె, జనవరి 6 ప్రభాతవార్త :

జాయింట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పికెఎం ఉడా ఛైర్మెన్ డాక్టర్ సురేష్‌బాబు మంగళవారం మదనపల్లె కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జాయింట్ కలెక్టర్‌కు ఉడా ఛైర్మెన్ పుష్పగుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిపాలన కేంద్రమైన మదనపల్లెలో జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తొలిసారిగా తాను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. అదే విధంగా అనధికార లేవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు కూడా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 23లోపు అనధికార లేవుట్లకు క్రమబద్ధీకరణకు గానూ ఎల్ఆర్ఎస్ కింద ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకొని క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉడా సెక్రటరీ పిఆర్.మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తేనే ప్రయాణం సురక్షితం

నందలూరు, జనవరి 6 ప్రభాతవార్త:

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరాలని మన్నూరు రూరల్ సీఐ ఏపీ మస్తాన్ అన్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం విద్యార్థుల భాగస్వామ్యంతో పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల తలకు గాయాలై ప్రాణాలు కోల్పోయే ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల తీవ్రతను తగ్గించుకోవచ్చని సూచించారు. అలాగే ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లికార్జున రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖోలో విద్యార్థుల ప్రతిభ

- నేపాల్ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

గాలివీడు, జనవరి 6(ప్రభాతవార్త):

యూత్ గేమ్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఓపెన్ నేషనల్ ఖోఖో పోటీల్లో అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం అ ద్వైత గురుకులం పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో అద్వైత గురుకులం బాలురు, బాలికలు రెండూ జట్లు జాతీయ విజేతలుగా ఎంపికకావడం వివేషం. ఈ అసాదారణ వి జయంతో జనవరి 25 నుంచి ఫిబ్రవరి 2 వరకు నేపాల్‌లో నిర్వహించనున్న అంతర్జాతీ ఖోఖో పోటీలకు ఈ రెండు జట్లు ఎంపికయ్యాయని పాఠశాల ఛైర్మ న్ డాక్టర్ బి.ఇంద్రసేన తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాదాన్యం ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, ప్రి న్సిపల్ కె.కిరణ్‌కుమార్‌ల సమర్థమైన మార్గదర్శకత్వమే ఈ విజయానికి ప్రధా న కారణమన్నారు. అలాగే విద్యార్థులను ఈ స్థాయికి తీర్చిదిద్దిన పీఈటీ నిమి లత కృషి అభినందనీయమన్నారు.

విజ్ఞానాల అడ్డా భారతదేశం డాక్టర్ పసుపులేటి శంకర్

రాజంపేట, జనవరి6 ప్రభాతవార్త

శంకర్ కు జ్ఞాపిక అందజేస్తున్న ఏయూ ప్రో ఛాన్సలర్ అభిషేక్ రెడ్డి

విజ్ఞానానికి ప్రపంచంలోనే భారతదేశం అడ్డా అని ఒంటిమి శ్రీపోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు.రాజంపేట అన్నమాచార్య విశ్వావిద్యాలయంలో మంగళవారం భారతీయ విజ్ఞాన వ్యవస్థ క్లబ్ ను ఆయన యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశములో శంకర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ కట్టడాలు విజ్ఞాన రంగములో భారతీయులు సాధించిన కృషి విషయాలు కోకొల్లలు అన్నారు. .ప్రపంచములో మొదటి విశ్వావిద్యాలయము తక్షశిల, నలంద కాగా మొదట వైద్యరంగములో శస్త్ర చికిత్స చేసిన వ్యక్తి చరకుడు అన్నారు.రైట్ సోదరుల కంటే ముందు ముంబై సముద్ర తీరమందు శివకర్ బాపూజీ తల్పదే విమానాన్ని నడిపారన్నారు.రాళ్ళను సైతము కరిగించగల గండక్రియా గానము కల దేశమన్నారు. బేలూరు హాలిబేడు శిల్ప సంపద ప్రపంచ మేధావులకు ప్రశ్నర్తాకముగా ఉన్నదన్నారు. మన 100 రూపాయలు నోట్ వెనుక ఉన్న బావి ని రాని ఉదయామతి 1050 సంవత్సరాల క్రింద నిర్మించినా నేటి శాస్త్రవేత్తల అంచనాలకు అందని రీతిలో ఉందన్నారు .వేదవ్యాసుడు రచించిన అర్థశాస్త్రము,వాల్మీకి అక్షరలక్ష కన్వాడుని వైశేషిక దర్శనము భారద్వాజుని యాంత్రవిజ్ఞాన సర్వస్వము చరకసంహిత తదితర గ్రంథాల గురించి వివరించారు.విద్యార్థులు నేటిఆధునిక పరిజ్ఞానముతో పాటు భారతీయ వారసత్వ సంపద విజ్ఞాన సంపదను కూడా అధ్యయనము చేయాలని సూచించారు. అన్నమాచార్య విశ్వావిద్యాలయ ప్రో ఛాన్సెలర్ అభిషేకరెడ్డి దేశ విజ్ఞాన సంపదను చక్కగా వివరించారు. సమావేశములో విశ్వావిద్యాలయ వైస్ ఛాన్సెలర్ సాయిబాబా రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ సమతానాయుడు, సివిల్ డిపార్టుమెంటు గౌతమి ,ఫార్మశి ప్రిన్సిపల్ స్వర్ణలత తదితరులు ప్రసంగించారు. అనంతరం డాక్టర్ శంకర్ కు అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రో ఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి జ్ఞాపిక అందజేసి సన్మానించారు.

డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాలు

డ్రోన్‌లు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కురబలకోట, జనవరి 6 ప్రభాతవార్త :

డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వీటిపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులను ముఖ్య అతిది నందకిషోర్ బరణేపల్లి అన్నారు. మంగళవారం కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్‌డీమ్డ్‌టుబి యూనివర్శిటిలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో స్టూడెంట్స్ యాక్టివిటి సెంటర్ ఆధ్వర్యంలో డ్రోన్ టెక్నాలజీ క్లబ్ సహకారంతో ఫైట్‌విత్ రెస్పానిబిలిటి-డ్రోన్ ఆపరేషన్, సెప్టీ ప్రోటోకాల్స్ అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డ్రోన్‌లను బాధ్యతయుతంగా వినియోగించే విధానాన్ని డైరెక్టర్‌ఆఫ్ జనరల్ ఆఫ్ సివిల్ ఏరివేషన్ నిబంధనలు రిమోట్‌పైలెట్ సర్టిఫికేషన్ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రకృతి విపత్తులు, వరదలు, మెడికల్ ఎమర్జెన్సీలు వంటి ఆపద సమయాల్లో డ్రోన్‌ల వినియోగం ద్వారా ప్రమాద తీవ్రతను ఎలా తగ్గించవచ్చో వివరించారు. వ్యవసాయ రంగంలో, రక్షణ రంగంలో డ్రోన్‌ల ప్రాముఖ్యతను తెలిపారు. డ్రోన్ బ్యాటరీ సెప్టీ గవర్నింగ్ ఏజెన్సీల పాత్ర యుద్ధసమయాల్లో సైనికులకు సరఫరా ఆయుధాలను అందించే అవగాహన పై తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రెడ్డిహేమంత్, డాక్టర్ఐ అరున్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రిజ్వాన్, ప్యాకెల్టిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్ వైయస్ కుటుంబంలో ముసలం

పులివెందుల జనవరి 6 ప్రభాత వార్త :

ఎంపీ అవినాష్‌రెడ్డి వైయస్ కుటుంబంలో పుట్టిన ముసలం అని రాజారెడ్డి కుటుంబాన్ని ఒకరిని ఒకరికి కాకుండా చేసి నిర్వీర్యం అయిందని అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి తల్లిని అడ్డుపెట్టుకొని డ్రామాలాడే నీ లాంటి తెలివితేటలు నాకు లేవు అని వైకాపా కాంట్రాక్టర్ వేసిన కేసు వల్లనే పులివెందులలో నిర్మాణాలు నిలిచిపోయాయి అని నియోజక వర్గం ఇంచార్జి బీటెక్ రవి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందులలో పేదలకు ఇళ్ల నిర్మాణం ఆగిపోవడానికి ఎంపీ అవినాష్ రెడ్డి మరియు ఆయన అనుచరులే ప్రధాన కారణమని, కాంట్రాక్టర్లకు అదనపు చెల్లింపులు జరిగినందున వాళ్లే కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని ఆరోపించారు. మహిళల దగ్గర ఇళ్ల పేరుతో ముక్కుపిండి రూ.35 వేలు వసూలు చేశారని మండిపడ్డారు. తన విద్యార్హతలపై వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, తాను కర్ణాటకలోని ధార్వాడ్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బిటెక్ పట్టా పొందానని, అది నిజమైన డిగ్రీ అని కావాలి అంటే నా రూమ్ మేట్ బండి శివశంకర్ రెడ్డి అని అడిగి తెలుసుకోండి అంటూ స్పష్టం చేశారు. వివేకాను హత్యచేసి నా మీద వేయాలని చూశారని, అంత తెలివి నాక లేదన్నారు. వైయస్సార్ తన పరిపాలనలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి కొంతవరకు రుణం తీర్చుకున్నారని కానీ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో ఏ మేరకు పులివెందుల అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఒక్క రూపాయి అవినీతి చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పట్టణ అధ్యక్షులు ,విద్యాశాఖ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బీసీ నాయకులు ఓబులు రెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

దువ్వూరు, జనవరి 06, ప్రభాతవార్త:

మండలంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ధనుంజయుడు అన్నారు. మంగళవారం 37వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని పేర్కొన్నారు. వాహనాలు నడిపేవారు పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ ర్యాలీలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం జనవరి 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బజారు వీధిలో కొలువైన అతిపురాతన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో సంకష్ట హర చతుర్థి పర్వదినం మంగళవారం రోజున ఆలయ ప్రధాన అర్చకులు పార్థ సారధి బటర్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి అర్చనలు, పంచామృతాభిషేకాలు, తమలపాకుల హారం పలు రకాల పుష్పాలతో అలంకరణలతో భక్తులకు దర్శన బాగ్యం కల్పించి . స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు పార్థ సారధి బటర్ అర్చక బృందం అనిల్ స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉద్యోగ భద్రత సర్కులర్ అమలు చేయాలి

మైదుకూరు, జనవరి 06, ప్రభాతవార్త:

కేంద్ర కార్యాలయం జారీ చేసిన ఉద్యోగ భద్రత సర్కులర్ అమలు చేయనందుకు నిరసనగా మైదుకూరు ఆర్టిసి గేటు ముందర నిరసన తెలియజేసిన ఆర్టీసీ ఉద్యోగులు,జోన్ వ్యాప్తంగా జరుగు ధర్నా కార్యక్రమములో భాగంగా డిపో నందు జరిగిన కార్యక్రమంలో డిపో సెక్రటరీ రాయుడు, అధ్యక్షులు రాజు, గ్యారేజ్ సెక్రటరీ రాయుడు, ట్రెజరర్ రాయుడు, డెలిగేట్ నరసింహులు, ఉద్యోగులు మాట్లాడుత